క్లుప్తంగా

వైభవంగా దీపోత్సవం



పాల్గొన్న ఆలయ చైర్మన్, అర్చకులు, తదితరులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలలో సందర్భంగా శనివారం రాత్రి దీపోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవారికి అభిషేకం, అలంకరణ, ఆరగింపు, మంగళాశాసనం, తీర్థప్రసాద వినియోగం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గండు సైదులు, సర్పంచ్ షేక్ సలీమారంజాన్, ఈఓ లక్ష్మణరావు, ధర్మకర్త సురభి కుషల్, కిరణ్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

నడిగూడెం : విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జి.రజిని అన్నారు. శనివారం మండలంలోని రత్నవరంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. మండలంలో మొత్తం 34 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయని, వల్లాపురం, రత్నవరంలలోని కేంద్రాలలో అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులు రెండు ఖాళీగా ఉన్నాయని, తెల్లబెల్లి, నడిగూడెం కేంద్రాలలో రెండు ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు.

గీత కార్మికుడికి పరామర్శ



గీత కార్మికుడిని పరామర్శిస్తున్న కెఎల్ఎన్ ప్రసాద్

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు పెండెం సోమయ్య ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి కిందపడటంతో గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న కౌండిన్య గౌడ సంఘం నాయకుడు, న్యాయవాది కెఎల్ఎన్ ప్రసాద్ శనివారం గడ్డిపల్లిలో సోమయ్యను పరామర్శించారు. ఎక్స్‌గ్రేషియా వచ్చేందుకు తనవంతు కృషిచేస్తానని అన్నారు. మెడికల్ ఖర్చులకు రూ.15 వేలు మంజూరు చేయిస్తానన్నారు. ఆయన వెంట ఎంపీటీసీ శోభన్‌బాబు, కుతుబ్‌షాపురం సర్పంచ్ నల్లపాటి వీరమ్మ, భాస్కర్, కారింగుల అరవింద్ తదితరులు ఉన్నారు.

ఘనంగా ఆలయాల ప్రథమ వార్షికోత్సవాలు

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని ఏరువాక గణపతి, సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి, సంతాన సోమేశ్వరస్వామి వార్ల దేవాలయాల్లో ప్రథమ వార్షికోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర పూజ, మండపారాధన, అభిషేకాలు, నివేదన, నీరాజన మంత్ర పుష్పం, తీర్థప్రసాదాలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. సర్పంచ్ శంకర్‌రెడ్డి, అర్చకులు భానుకిరణ్‌శర్మ, రామకృష్ణ, భరణి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కంతమహేశ్వరస్వామి ఆలయానికి విరాళం



గౌడ పెద్దలకు విరాళం అందజేస్తున్న భాస్కర్‌రావు

కోదాడరూరల్ : మండల పరిధిలోని ఎర్రవరంలో కంతమహేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు భాషబోయిన భాస్కర్‌రావు, కుమారుడు అనిల్‌చందు శనివారం రూ. లక్ష వెయ్యి నూట పదహార్ల విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో పెండెం శ్రీనివాసరావు, బెల్లంకొండ నాగయ్య, రావుల వెంకటేశ్వర్లు, సుల్తాన్ ముత్తయ్య, బూర శ్రీనివాసరావు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, వెంకటి, వెంకట్రావ్, జయరాజు తదితరులు ఉన్నారు.

జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు

హుజూర్‌నగర్ : న్యాయవాదులు వృత్తిపరంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్ జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రామిరెడ్డి, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు శనివారం తెలిపారు. న్యాయవాదులు తమ సమస్యలపై కోర్టు విధులు బహిష్కరించి నిరసనలు తెలపడాన్ని నివారించడానికి హైకోర్టు ఆదేశాలతో ఈ కమిటీని ఏర్పాటు చేశారని చెప్పారు. కేసులు దాఖలు చేసే ప్రక్రియ, కేసుల విచారణ ప్రక్రియలో, న్యాయవాదుల పట్ల న్యాయశాఖ సిబ్బంది అనుచిత ప్రవర్తన గాని, న్యాయవాదులకు ఏదైనా సమస్య ఎదురైనట్లయితే జిల్లా కమిటీని ఆశ్రయించి తగు పరిష్కారం పొందవచ్చని వారు పేర్కొన్నారు. జిల్లా కమిటీలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి, సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు సభ్యులుగా ఉంటారని వారు వివరించారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



హుజూర్‌నగర్‌రూరల్ : లింగగిరి రైతు వేదికలో రైతును సన్మానిస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తదితరులు



మునగాల : నేలమర్రిలో రైతు దినోత్సవం సందర్భంగా ర్యాలీలో ట్రాక్టర్ నడుపుతున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



గరిడేపల్లి: పానుగోడులో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, రైతులు

మునగాల : తెలంగాణలో రైతుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం మండలంలోని నేలమర్రిలో నిర్వహించిన రైతు దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామంలో వంద ట్రాక్టర్లతో రైతులు స్వాగతం పలుకగా వేదిక వద్దకు ఎమ్మెల్యే ట్రాక్టర్ నడుపుకుంటూ వచ్చారు. అనంతరం రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు బంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్, సకాలంలో నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందించడంతో పాటు పండించిన ధాన్యాన్ని రైతుల కల్లాల వద్దే మద్దతు ధరతో కొనుగోలు చేస్తూ రైతులకు అండగా నిలుస్తుందన్నారు. మోతె, నడిగూడెం, మునగాల మండలాల్లోని నెర్రెలు బారిన వేల ఎకరాల నేల దశాబ్ది కాలంలోనే పచ్చని మాగాణిగా మారిందన్నారు. కార్యక్రమంలో కోదాడ ఆర్డీఓ ఎల్.కిశోర్‌కుమార్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సుంకర అజయ్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, డీఎల్‌సీఓ శ్రీరాములు, వ్యవసాయ శాఖ ఏడీఏ తంగెళ్ల వాసు, తహసీల్దార్ జవహర్‌లాల్, మాజీ జెడ్పీటీసీ కోల ఉపేందర్‌రావు, సర్పంచ్ జలగం సోములు, పీఏసీఎస్ చైర్మన్లు సత్యనారాయణ, సీతరాములు, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మారెడ్డి, శ్రీనివాసరావు, వెంకటరెడ్డి, రవీందర్‌రెడ్డి, లింగయ్యయాదవ్, కృష్ణమాచారి, నాగిరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.

తెలంగాణ అద్భుత పరివర్తనను సాధించింది

హుజూర్‌నగర్‌రూరల్ : వ్యవసాయ రంగంలో తెలంగాణ రాష్ట్రం అద్భుత పరివర్తనను సాధించిందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని లింగగిరిలోని రైతు వేదికలో నిర్వహించిన రైతు దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగం పునరుజ్జీవం కోసం సీఎం కేసీఆర్ సమగ్రమైన కార్యచరణను రూపొందించి వ్యవసాయానికి ప్రాణాధారమైన కరెంట్, సాగునీరు అందిస్తున్నారని తెలిపారు. రైతులకు పెట్టుబడి సహాయం రూ.10 వేలు, రూ.5 లక్షల రైతుబీమా, రైతు వేదికలు, కొనుగోలు కేంద్రాలు, కల్తీలేని విత్తనాలు, చెరువుల పునరుద్ధరణ, మిషన్ కాకతీయ వంటి పథకాలు అమలు చేస్తూ రైతును రాజును చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని కొనియాడారు. ముందుగా రైతులు ట్రాక్టర్లతో నిర్వహించిన భారీ ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొని ట్రాక్టర్ నడుపుతూ రైతులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో డీపీఓ యాదయ్య, ఆర్డీఓ వెంకారెడ్డి, జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి రాహుల్, ఏడీఏ సంధ్యారాణి, ఎంపీపీ శ్రీనివాస్, జెడ్పీటీసీ సైదిరెడ్డి, ఏఓ స్వర్ణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్లు, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘనత కేసీఆర్‌దే

కోదాడరూరల్ : మండల పరిధిలోని గుడిబండ, కాపుగల్లు, అల్వాలపురం, చిమిర్యాల రైతు వేదికలలో శనివారం రైతు దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుడిబండలో ఎంపీపీ చింత కవితారాధారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయాన్ని పండుగలా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. అదేవిధంగా కాపుగల్లులో పలు రకాల పంటలను సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న రైతు బాలెబోయిన రాజును సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ మండలపు కృష్ణకుమారిశేషు, ఏఓ పి.రజిని, అలివేలుమంగమ్మ, దొంగల లక్ష్మీనారాయణ, కాసాని శ్రీనివాసరావు, సాధినేని లీలాఅప్పారావు, పొట్టా శ్రీవిజయకిరణ్, పాముల మస్తాన్, వంకరొట్టె కోటేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్లు నలజాల శ్రీనివాసరావు, ముత్తవరపు రమేష్, నంబూరి సూర్యం పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

కోదాడరూరల్ : రైతుల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీషాలక్ష్మీనారాయణ అన్నారు. శనివారం మండల పరిధిలోని అల్వాలపురంలో నిర్వహించిన రైతు దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వరరెడ్డి, ఎంపీడీఓ విజయశ్రీ, సర్పంచ్ శోభరాణి, పీఏసీఎస్ చైర్మన్ ఆవుల రామారావు, కమతం వెంకటయ్య, మామిడి రామారావు, సంపెట ఉపేందర్ తదితరులు ఉన్నారు.

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్

నడిగూడెం : సీఎం కేసీఆర్ రైతు బాంధవుడు అని ఎంపీపీ యాతాకుల జ్యోతి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం మండల కేంద్రంతో పాటు, రత్నవరం, సిరిపురం, కరివిరాల గ్రామాలలోని రైతు వేదికలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఆ గ్రామాలలో ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. ఉత్తమ రైతులను సన్మానించారు. జెడ్పీటీసీ బాణాల కవిత, వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ టి.నాగేశ్వరరావు, ఎంపీడీఓ యం.యర్రయ్య, ఏఓ రాజగోపాలరావు, ఎంపీఓ ఎర్ర లింగారెడ్డి, రైతు సమన్వయ మండల కన్వీనర్ కాసాని వెంకటేశ్వర్లు, సహకార సంఘాల చైర్మన్లు పుట్టా రమేష్, గోసుల రాజేష్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వెంకటనర్సయ్య, సర్పంచ్‌లు నాగలక్ష్మి, పద్మ, లక్ష్మీవీణ, చంద్రయ్య, వెంకటరెడ్డి, జలీల్, రామారావు, ఏఈఓలు పిచ్చయ్య, మౌనిక, రేష్మ, వినోద్, రైతులు పాల్గొన్నారు.

చిలుకూరు : రైతులకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉందని ఎంపీపీ బండ్ల ప్రశాంతికోటయ్య అన్నారు. శనివారం చిలుకూరు, బేతవోలు గ్రామాల్లోని రైతు వేదికలో జరిగిన రైతు దినోత్సవ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. సీఎం కేసీఆర్ రైతులను అన్నివిధాలుగా ఆదుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషా నాగేంద్రబాబు, మండల ప్రత్యేక అధికారి రూపేందర్‌సింగ్, తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీఓ ఈదయ్య, డీసీసీబీ డైరెక్టర్ కొండా సైదయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డా సురేష్‌బాబు, సొసైటీ చైర్మన్ అలసకాని జనార్దన్, డీఎల్‌డీపీ డైరెక్టర్ కస్తూరి నర్సయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వ్యవసాయాధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ కార్యదర్శులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : చింతలపాలెంలో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు

వ్యవసాయ రంగంలో ప్రగతి సాధించాం

గరిడేపల్లి : వ్యవసాయ రంగంలో తెలంగాణ రాష్ట్రం ప్రగతి సాధించిందని ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్ అన్నారు. శనివారం గరిడేపల్లి, పానుగోడు రైతు వేదికల్లో రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు సర్పంచ్‌లు జోగు సరోజనిపిచిరెడ్డి, యడవల్లి చంద్రారెడ్డి, సీతారాంరెడ్డి, ఎంపీటీసీ రామ్ మల్లమ్మ, కడప ఇసాక్, స్వప్న, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు అనంతు చంద్రయ్య, పంచాయతీ సెక్రటరి సైదులు, సుమతి, నాగేందర్, వ్యవసాయ అధికారి గోపి, పీఏసీఎస్ సీఈఓ ఉపేందర్, జోగు అరవింద్‌రెడ్డి, నాగయ్య, అశోక్, మండల వ్యవసాయ అధికారి ప్రియతమ్, స్పెషల్ ఆఫీసర్ సంతోష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రైతులు అధిక దిగుబడులు సాధించాలి

మఠంపల్లి : వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలతో రైతులు సాగులో అధిక దిగుబడులు సాధించాలని ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్ అన్నారు. శనివారం మండలంలోని వరదాపురం క్లస్టర్‌లో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన రైతు దినోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ జగన్‌నాయక్, సర్పంచ్ బచ్చలకూరి అఖిలబాబు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బానోతు బాబునాయక్, మండల స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ, తహసీల్దార్ సాయాగౌడ్, ఎంపీడీఓ జానకిరాములు, ఎంపీఓ ఆంజనేయులు, ఏఈఓ ఝాన్సీరాణి, మున్నానాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ లింగయ్యగౌడ్, పల్లె మట్టయ్య, సైదులు తదితరులున్నారు.

వ్యవసాయ రంగం అభివృద్ధిపై అవగాహన

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం చింతలపాలెం, దొండపాడు క్లస్టర్ల పరిధిలో రైతు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో రైతులు ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో ర్యాలీగా రైతు వేదికల వద్దకు చేరుకున్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో జరిగిన అభివృద్ధి, రైతు బీమా, రైతు బంధు గురించి ఏఈఓలు వివరించారు. ప్రత్యేక అధికారులు స్వామి, శ్రీనివాసగౌడ్, నాగేందర్, అజీజ్, ఎంపీపీ వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ చంద్రకళ, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ వాజిద్ అలీ, ఏఈఓలు రియాజ్, సంధ్య, సునిత, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్లు, రైతులు పాల్గొన్నారు.



నేరేడుచర్లలో మాట్లాడుతున్న డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి

ప్రగతి నివేదిక కరపత్రం ఆవిష్కరణ

హుజూర్‌నగర్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా హుజూర్‌నగర్‌లోని రైతు వేదికలో శనివారం రైతు దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగంలో జరిగిన అభివృద్ధి, రైతు బీమా, రైతు బంధు గురించి ఏఈఓ ప్రణయ్ వివరించారు. విద్యుత్, వ్యవసాయ రంగాలలో సాధించిన ప్రగతి నివేదిక కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి తహసీల్దార్ జయశ్రీ, పీఏసీఎస్ చైర్మన్ వై.శ్రీనివాస్, రైతు బంధు సమితి కోఆర్డినేటర్ రాయల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు శంభయ్య, రాంగోపి, రైతులు అమర్‌నాథ్‌రెడ్డి, అమర్‌గౌడ్, వివిధ శాఖల సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

రైతుల కష్టాలు తీరాయి

పాలకవీడు : సీఎం కేసీఆర్ నాయకత్వంలో రైతాంగం కష్టాలు తీరాయని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ యరడ్ల సత్యనారాయణరెడ్డి అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని గుడుగుంట్లపాలెం, జాన్‌పహాడ్, బొత్తలపాలెం గ్రామాల్లోని రైతు వేదికలలో రైతు దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఎంపీపీ భూక్యా గోపాల్, తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీఓ వెంకటాచారి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మార్కెట్ కమిటీ సభ్యులు, పీఏసీఎస్ సభ్యులు, రైతు బంధు సమితి సభ్యులు, రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : నేరేడుచర్ల, జానలదిన్న క్లస్టర్ల పరిధిలో రైతు దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ చల్లా శ్రీలతారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్‌లు పాల్గొని మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ పని చేస్తున్నారన్నారు. సర్పంచ్ తాటికొండ అమృతారెడ్డి, కోఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ రాజశ్రీ, బ్యాంకు మేనేజర్ రవికుమార్, డి.శ్రీనివాస్, అనిల్, రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మేళ్లచెరువు, రామాపురం, కందిబండ గ్రామాల్లో

మేళ్లచెరువు : మండల కేంద్రంతో పాటు మేళ్లచెరువు, రామాపురం, కందిబండ గ్రామాల్లోని రైతు వేదికలలో రైతు దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయాల నుంచి రైతు వేదికల వరకు రైతులు ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. పది సంవత్సరాల కాలంలో వ్యవసాయ రంగంలో జరిగిన అభివృద్ధి గురించి అధికారులు రైతులకు వివరించారు. ప్రత్యేకాధికారి పుండరిక చారి, డీఈఓ అశోక్, ఎంపీపీ పద్మ, జెడ్పీటీసీ పద్మగోవిందరెడ్డి, తహసీల్దార్ దామోదర్‌రావు, వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్‌లు శంకర్‌రెడ్డి, అబ్రహం, మల్లికార్జున్, ఎంపీటీసీలు, ఏఈఓలు, రైతు బంధు సమితి సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



మఠంపల్లి : వరదాపురంలో రైతులకు ప్రోత్సాహక అవార్డులు అందిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



కోదాడరూరల్ : అల్వాలపురంలో రైతులను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీష

సీపీఐలో గిరిజనుల చేరిక



సీపీఐలోకి ఆహ్వానిస్తున్న నాయకులు

నేరేడుచర్ల : మండలంలోని బురుగుల చినతండాకు చెందిన పలువురు గిరిజనులు శనివారం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దూళిపాల ధనుంజయ నాయుడు ఆధ్వర్యంలో సీపీఐలో చేరారు. ఈ సందర్భంగా ధనుంజయనాయుడు వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. సీపీఐలో చేరిన వారిలో మాలోతు కోటయ్య, సీత్య, జాను, పవన్, కోటియా, లాల్, సందీప్, గణేష్, లావూరి రమేష్‌లు ఉన్నారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి కత్తి శ్రీనివాస్‌రెడ్డి, మండల కార్యదర్శి ఎల్లబోయిన సింహాద్రి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రావుల సత్యం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఉన్నారు.

సర్దార్ పాపన్నగౌడ్ యువజన సంఘం కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులు

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెం గ్రామంలోని శ్రీసురమాంబిక సమేత కంతమహేశ్వరస్వామి దేవాలయంలో శ్రీ సర్దార్ పాపన్నగౌడ్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఈనెల 23, 24, 25 తేదీలలో శ్రీసురమాంబిక సమేత కంతమహేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, గౌడ యువజన సంఘం సమస్యలపై ఉద్యమించాలని, గీత కార్మిక వృత్తిదారులకు గుర్తింపు కార్డుల కోసం పోరాడలని తీర్మానించారు. కాగా సంఘం అధ్యక్షుడిగా చెన్నగాని పురుషోత్తం, ఉపాధ్యక్షుడిగా నర్సింగ్ వీరాంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా గుండు సురేష్, సహాయ కార్యదర్శిగా నర్సింగ్ వినయ్, కార్యదర్శులుగా తెలబాటి శ్రీను, గుండు రమేష్, కోశాధికారిగా బొల్లెపల్లి అరవింద్, గుండు వినోద్, సహాయ కోశాధికారిగా గుండు వీరబాబులతో పాటు కార్యవర్గ సభ్యులుగా అమరగాని యశ్వంత్, అమరగాని మణిదీప్, గుండు వినయ్, పాలంపల్లి వేణు, నవీన్, నర్సింహారావు, వెంకటేష్, రవి, సలహాదారులుగా నాగేశ్వర్‌రావు, నరేష్‌ను ఎన్నుకున్నారు.

ఘనంగా మంత్రి హరీష్‌రావు జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ జ్యోతి, తదితరులు

నడిగూడెం : రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ యాతాకుల జ్యోతి, జెడ్పీటీసీ బాణాల కవిత, స్థానిక సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి, నడిగూడెం పీఏసీఎస్ చైర్మన్ పుట్టా రమేష్, కోఆప్షన్ మాజీ సభ్యుడు ఎండీ.జలీల్, ఎస్‌కె.ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బీమా చెక్కు అందజేత

గరిడేపల్లి : బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండలంలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రేవూరి శ్రీను ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. దీంతో మంజూరైన పార్టీ బీమా రెండు లక్షల రూపాయల చెక్కును శ్రీను భార్య జ్యోతికి శనివారం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్, దొంతగాని శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ చికల కాశయ్య, మాశెట్టి శ్రీహరి, కుక్కడపు గురువయ్య, నవీన్‌రెడ్డి, వెంకట్, నర్సిరెడ్డి నాయకులు పాల్గొన్నారు.



పార్టీ బీమా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

శ్రీనివాస్‌కు నివాళి

గరిడేపల్లి : మండలంలోని పానుగోడు గ్రామంలో శనివారం నిర్వహించిన మేళ్లచెరువు శ్రీనివాస్ పెద్దకర్మకు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి హాజరై అతని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

జగన్‌మోహన్‌రెడ్డి మృతి బాధాకరం

కోదాడ : చిన్న వయస్సులోనే అందరి మన్ననలు పొందిన విప్పకుంట్ల జగన్‌మోహన్‌రెడ్డి అకాల మరణం తీవ్ర బాధాకరమని కోదాడ, హుజూర్‌నగర్ ఎమ్మెల్యేలు బొల్లం మల్లయ్యయాదవ్, సైదిరెడ్డిలు అన్నారు. శనివారం కోదాడలో జరిగిన జగన్‌మోహన్‌రెడ్డి సంతాప కార్యక్రమంలో వారు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా కోదాడ మాజీ ఎమ్మెల్యేలు నలమాద పద్మావతి, వేనేపల్లి చందర్‌రావులు జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వ్యాపారవేత్తగా రాణిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి అకాల మరణం తీవ్రంగా బాధించిందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి మృతితో మంచి మిత్రున్ని కోల్పోయానని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి అన్నారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ పార్టీ కోదాడ పట్టణ ఉపాధ్యక్షుడు గడ్డం సూర్యారెడ్డి, ఎంపీపీ చింతా కవిత, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, చక్కెర చిన్నపరెడ్డి, డాక్టర్ సుబ్బారావు, వెంకటరెడ్డి, భాస్కర్, చంద్రారెడ్డి, వీరారెడ్డి, సినర్జీ గ్రూప్ ఆఫ్ కంపెనీ ప్రతినిధులు, ఉద్యోగులు, బంధుమిత్రులు ఉన్నారు.



జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు మల్లయ్యయాదవ్, సైదిరెడ్డి తదితరులు

కార్యకర్తలకు అండగా ఉంటా

చిలుకూరు : బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని ఆ పార్టీ కోదాడ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ కె. శశిధర్‌రెడ్డి అన్నారు. చిలుకూరుకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు సిరాపురపు భిక్షం ఇటీవల బైక్ పైనుంచి కింద పడటంతో గాయాలయ్యాయి. దీంతో భిక్షంను చిలుకూరులో శనివారం శశిధర్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ బొలిశెట్టి నాగేంద్రబాబు, పార్టీ నాయకులు బండ్ల కోటయ్య, నాయకులు పాల్గొన్నారు.

సర్కారు బడుల్లో కార్పొరేట్ స్థాయి విద్య

మునగాల : సర్కారు బడుల్లో కార్పొరేట్ స్థాయి విద్య అందుతుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడి బాట ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. మన ఊరు- మన బడితో తెలంగాణలోని పాఠశాలల రూపురేఖలు మారాయని చెప్పారు. తల్లిదండ్రులు తమ చిన్నారులను సర్కారు బడుల్లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత చదువులు చదివి అనుభవం గల ఉపాధ్యాయులతో విద్యాబోధన ఉంటుందన్నారు. ఆంగ్ల విద్యతో పాటు ఉచిత పుస్తకాలు, దుస్తులు, ఈ ఏడాది నుంచి కొత్తగా నోటు పుస్తకాలను ప్రభుత్వమే అందిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎండీ.సలీమ్ షరీఫ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి.సీతారామరాజు, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మునగాలలో బడిబాట ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

'బడిబాట' ను విజయవంతం చేయాలి

చిలుకూరు : మండలంలోని రామ్‌నగర్‌లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో శనివారం గ్రామంలో బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరారు. బడిబాటను విజయవంతం చేయాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండా వెంకయ్య, ఉపాధ్యాయులు వీరబాబు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

హుజూర్‌నగర్‌రూరల్ : తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సర్పంచ్ కర్నాటి అంజిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని లింగగిరిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కోటిరెడ్డితో కలిసి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ ఎస్‌కె నబీ, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తుంబాయిగడ్డలో..

గరిడేపల్లి : గరిడేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని తుంబాయిగడ్డలో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ హెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయుడు సి.సత్యనారాయణరెడ్డి, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం మానస, స్వర్ణలత, రామకృష్ణ, స్థానికులు పాల్గొన్నారు.

కల్మలచెరువులో..

మండలంలోని కల్మలచెరువులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో శనివారం జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. స్థానిక సర్పంచ్ విజయసీతారాంరెడ్డి, వైస్ ఎంపీపీ ప్రమీలావెంకటరమణారెడ్డి, వార్డు సభ్యులు ప్రేమ్‌కుమార్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ బచ్చలకూరి శ్రీను, ఉపాధ్యాయులు రావుల రాంబాబు, శ్రీను, రేణుక, విజయలక్ష్మి, అశోక్ ఉన్నారు.

విద్యార్థుల హాజరు శాతం పెంచాలి

మఠంపల్లి : మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచాలని జెడ్పీటీసీ బానోతు జగన్‌నాయక్ కోరారు. శనివారం మండలంలోని భీల్యానాయక్‌తండా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో చేపట్టిన బడిబాట కార్యక్రమ కరపత్రాలను సర్పంచ్ బానోతు శాంతితో కలిసి ఆవిష్కరించి, ర్యాలీ ప్రారంభించి మాట్లాడారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

నేరేడుచర్ల: నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు శనివారం శివాజీనగర్‌లో బడిబాట నిర్వహించారు. తహసీల్దార్ సరిత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని, పిల్లలను చేర్పించాలని కోరారు. కౌన్సిలర్ నాగయ్య, ఇంజమూరి వెంకటయ్య, ఉపాధ్యాయులు నర్సకుమారి, వెంకటేశ్వర్‌రావు, ప్రభాకర్‌రెడ్డి, రషీద్‌ఖాన్, అన్నపూర్ణ, కళ్యాణి, భవాని, స్రవంతి, లాల్, సరస్వతి తదితరులున్నారు.



నేరేడుచర్లలో..



గరిడేపల్లి : తుంబాయిగడ్డలో..

దిర్శించర్లలో..

దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, హెచ్‌ఎం బట్టు మధు మాట్లాడుతూ మన ఊరు- మన బడి కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తయారయ్యాయని తెలిపారు. ఎస్ఎంసీ చైర్మన్ కిరణ్మయి, సైదులు, శ్రీను, ఉపాధ్యాయులు వి. శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్, అశోక్‌కుమార్, విజయ్‌కుమార్, యాదగిరి తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించాలి

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రం- 5 పరిధిలో శనివారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. 3 నుంచి 5 ఏళ్ల లోపు పిల్లలను కేంద్రంలో చేర్పించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్, ఆయా తదితరులు పాల్గొన్నారు.

చింతలపాలెం మండలంలో..

చింతలపాలెం మండలంలోని గుడిమల్కాపురంలో శనివారం అంగన్‌వాడీ బడి బాట నిర్వహించారు. వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ రంగాచారి, సర్పంచ్ పద్మవతి, పాఠశాల, అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.